RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ | సోమవారం,ఆగస్టు17,2026 | వెల: రూ.1/-



## రైల్వే స్టేషన్లలో కలుషిత నీరు

- కాగ్ నివేదికతో రంగంలోకి దిగిన కేంద్రం
- రైల్వే స్టేషన్లలో కలుషిత తాగునీటిపై కాగ్ నివేదికతో కేంద్రం అప్రమత్తం

న్యూఢిల్లీ,ఆగస్టు16,

దేశవ్యాప్తంగా పలు రైల్వే స్టేషన్లలో ప్రయాణికులకు అందిస్తున్న తాగునీరు సురక్షితం కాదని, ప్రమాదకర బ్యాక్టీరియా ఆనవాళ్లు ఉన్నాయని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక హెచ్చరించడంతో రైల్వే మంత్రిత్వ శాఖ తీవ్రంగా స్పందించింది. స్టేషన్లలో సురక్షితమైన తాగునీటిని అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని రైల్వే బోర్డును ఆదేశించారు.



## చంద్రగిరిలో ఏనుగుల బీభత్సం

- చంద్రగిరి సమీపంలో ఏనుగుల సంచారంతో ప్రజలు ఆందోళన
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశం

అమరావతి,ఆగస్టు16,

తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలోని ఎర్రవారిపాలెం మరియు సమీప గ్రామాల్లో ఏనుగుల గుంపు సంచారం స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. శేషాచలం అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఈ ఏనుగులు రాత్రివేళల్లో పంట పొలాలపై పడి తీవ్ర నష్టాన్ని కలుగజేస్తున్నాయి.

ఈ విషయంపై స్పం దించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అ టవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ క ల్యాణ్, ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధా న్యత ఇవ్వాలని అటవీ శాఖ ఉన్నతా ధికారులను ఆదేశించారు.



# మాట నిలబెట్టుకుంటా

- ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తా
- సీతక్కను ఆడబిడ్డగా గౌరవిస్తున్నా
- ఒకడు రక్తం పంచుకు పుట్టిన సోదరిని ఆస్తి కోసం ఇంటి నుంచి పంపించాడు
- బుద్ధి చెప్పాల్సిన తండ్రి ఫామ్‌హౌస్‌లో పడుకున్నాడు
- ఇంకొకరు అఘోరా పూజలు చేస్తున్నాడు
- వీళ్లు తెలంగాణ ఆడబిడ్డలకు మేలు చేస్తారా?

మహబూబాబాద్/ములుగు, ఆగస్టు 16

'మట్టిలో కలిసినా సరే.. ఇచ్చిన మాట నిలబెట్టకోవడమే లక్ష్యంగా పనిచేస్తా. హామీలన్నీ నెరవేరుస్తా. గత బీఆర్ఎస్ నాయకులు అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని చేసినా చేతిలో పెడితే, కేసీఆర్ చేసిన అప్పులకు నెలకు 7,500 కోట్ల రూపాయలు చెల్లిస్తూ, సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ముం దుకు తీసుకు వెళ్లడానికి రోజుకు 18 గంటలు కష్టపడు తున్నా.రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా పథకం కింద ఏటా 12 వేల రూపాయలను ఇస్తు న్నా' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్నారు. అమ్మవారికి తులాభారంలో బం గారం (బెల్లం) సమర్పించారు. గద్దెల వద్ద దివ్యాంగులు, వితంతు, ఒంటరి మహిళలకు చేయూత పింఛన్ల పంపిణీని ప్రారం భించి పలువురు మహిళలు, దివ్యాంగులకు స్వయంగా పింఛన్లు అంది ంచారు.మహిళా సంఘాల సభ్యులతో సమావేశమై వారి ఆర్థిక ప్రగతిని తెలుసు కున్నారు. సమ్మక్క-సార లమ్మ బిడ్డలకు ప్రత్యేకంగా నాణ్యమైన చీరలు అంది స్తున్నామని సీఎం తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్లో అకా చెల్లెళ్లకు చిలకపచ్చ రంగు చీరలను పంపిణీ చేయను న్నట్లు వెల్లడించారు. ములుగు పర్యటన అనంతరం పరకాలకు చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి రూ.484 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.వంద పడకల ఆసుపత్రి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవనాలను ప్రారంభి ంచారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. 'మా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను సారెగా పెట్టాం. ఈ ఏడాది డిసెంబరులో చిలకపచ్చ రంగు చీరలని అందించబోతున్నాం

### తుమ్మితే ఊడిపోయే ప్రభుత్వం

# కాంగ్రెస్‌ది

- చెవుల్లో దూది పెట్టుకున్నా సరే.. భాగ్యలక్ష్మిఆలయం వద్ద ఆలపిస్తాం
- ఎంఐఎం నేతలారా దమ్ముంటే అడ్డుకోండి
- మోదీ బియ్యం అవసరం లేదని కేంద్రానికి లేఖ రాస్తారా?



హైదరాబాద్, ఆగస్టు 15

పాతబస్తీలో ని భాగ్యలక్ష్మి ఆలయం వద్ద లక్షలాది మందితో వందేమాతరం గీతాలాపన చేయిస్తా, ఎంఐఎం నేతలారా దమ్ముం టే అడ్డుకోండని, చెవుల్లో దూది పెటుకున్నా వినిపించేలా చేస్తామని కేంద్రమంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. స్మార్ట్ రేషన్ కార్డుపై మోదీ ఫొటో ఎందుకు పెట్టరని, మరీ ప్రధాని మోదీ ఇస్తున్న బియ్యం అవసరం లేదని కేంద్రానికి లేఖ రాసే దమ్ము ఉందా? అంటూ కాంగ్రెస్‌ను విమర్శించారు.జనాభా 3.5 కోట్లుంటే 3 .43 కోట్ల మందికి ఉచితంగా బియ్యం ఇస్తారా? అని నిలదీశారు. 22ఏ నిషేధిత జాబితా పేరుతో రాష్ట్రంలో మహాదోపిడీ జరుగుతుందని ఆయన ఆరోపించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాల యంలో కేంద్రమంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. కోటి మంది యువతకు ఏఐ శిక్షణ ఇస్తామని ప్రధాని మోదీ ఎర్రకోటపై ప్రకటించడం హర్షణీయమన్నారు. పోటీ పరీక్షల కోసం ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామని చెప్పడం అభినందనీయమన్నారు.రోజ్ గార్ మేళా పేరిట 12 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసిన ఘనత మోదీదే అన్నారు. గతంలో అసెంబ్లీలో వందేమాతర గీతాలాపనను ఎంఐఎం బహిష్కరించిందని, కాంగ్రెస్ కూడా వాళ్లకే వత్తాసు పలికిందని ఫైరయ్యారు. ఇకపై వందేమాతారాన్ని అవమానించే వాళ్లంతా దేశ ద్రోహు లేనని పేర్కొన్నారు.వందేమాతరం గీతాన్ని అవమానిస్తే 3 ఏళ్ల జైలు శిక్ష, జరిమానా తప్పదని, చట్ట ప్రకారం వ్యవహరించే తమను మతత త్వవాదులంటారా?,
జెన్ జీలా రా...ఆలోచించన చేయాలని కోరారు. స్మార్ట్ రేషన్ కార్డులపై సీఎం, మంత్రుల ఫొటోలు ఎందుకని ప్రశ్నించారు. తువి ్మతే ఊడిపోయే ప్రభుత్వం కాంగ్రెస్ దన్నారు.

## చర్లపల్లి నుంచి గోరఖ్‌పూర్‌కు కొత్త రైలు

- చర్లపల్లి నుంచి గోరఖ్‌పూర్‌కు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్
- అక్టోబర్ 2న ప్రారంభం కానున్న సర్వీసులు




హైదరాబాద్,ఆగస్టు16

హైదరాబాద్ నుంచి ఉత్తరప్రదేశ్‌కు ప్రయాణించే వారికి దక్షిణ మధ్య రైల్వే శుభవార్త అందించింది. చర్లపల్లి టెర్మినల్ నుంచి గోరఖ్‌పూర్ జంక్షన్ మధ్య కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ (22075/22076) రైలును ప్రవేశపెట్టనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ నాన్-ఏసీ సూపర్ ఫాస్ట్ రైలు సర్వీసులు 2026 అక్టోబర్ నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి.ఈ రైలు (22075) చర్లపల్లి నుంచి గోరఖ్‌పూర్‌కు తన రెగ్యులర్ సర్వీసును అక్టోబర్ 2వ తేదీ (శుక్రవారం) నుంచి ప్రారంభించనుంది.

## హైదరాబాద్-అమరావతి: పక్కపక్కనే హైస్పీడ్ రైల్

- హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైలు, ఫ్యూచర్ సిటీ-బందరు ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం
- రెండు ప్రాజెక్టులు ఒకదానికొకటి సమాంతరంగా నిర్మాణం



హైదరాబాద్,ఆగస్టు16,

హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి, బందరు పోర్టులను అనుసంధానించేలా రెండు భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు సమాంతరంగా పరుగులు పెట్టనున్నాయి. హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైల్వే లైన్, ఫ్యూచర్ సిటీ-బందరు పోర్టు 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేలను పక్కపక్కనే నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమికంగా అంగీకరించాయి.

## ఉత్తరాంధ్రకు అలర్ట్

- అల్పపీడనం నేడు వాయుగుండంగా బలపడే అవకాశం
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరిక
- ఏపీలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు!



అమరావతి,ఆగస్టు16

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి తీవ్ర అల్పపీడనంగా మారింది. వాయవ్య బంగాళాఖాతంలో, ఉత్తర ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాలకు దగ్గరలో కేంద్రీకృతమైన ఈ వ్యవస్థ సోమవారం నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. దీని ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్రలో రానున్న నాలుగైదు రోజులు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఉత్తరాంధ్ర తీర ప్రాంతానికి హెచ్చరికలు జారీ చేసింది.తీవ్ర అల్పపీడనం కారణంగా ఉత్తరాంధ్ర తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, అలల ఉద్ధృతి ఎక్కువగా ఉంటుందని పేర్కొంది.



### యూఎస్‌లో ఆగని

## గన్ కల్చర్

ఇంటర్నెట్ న్యూస్,ఆగస్టు16

అమెరికాలో గన్ కల్చర్ మరోసారి పంజా విసిరింది. నిన్న ఒక్కరోజే కెంటకీ, వర్జీనియా రాష్ట్రాల్లో జరిగిన రెండు వేర్వేరు కాల్పుల ఘటనల్లో ఒకరు మరణించగా, చిన్నారులతో సహా తొమ్మిది మంది గాయపడ్డారు. ఈ వరుస ఘటనలు స్థానికంగా తీవ్ర భయాందోళనలకు కారణమయ్యాయి.వివరాల్లోకి వెళితే.. కెంటకీ రాష్ట్రంలోని లెక్సింగ్‌టన్ నగరంలో ఉన్న చార్లెస్ యంగ్ పార్కులో శనివారం సాయంత్రం దుండగులు కాల్పులకు తెగబడ్డారు.

## కల్తీకి చెక్.. తెలంగాణలో 'టీజీ సేఫ్' ఏర్పాటు

- ఆహార, ఔషధ నియంత్రణ శాఖలను విలీనం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం
- 'టీజీ సేఫ్' పేరిట కొత్త ఏకీకృత అథారిటీ ఏర్పాటు
- నూతన కమిషనర్‌గా ఐపీఎస్ అధికారి అవినాశ్ మహంతి నియామకం
- ఆహార, ఔషధాల కల్తీని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడటమే లక్ష్యం
- నియంత్రణ వ్యవస్థల ఆధునికీకరణకు రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు



హైదరాబాద్,ఆగస్టు16

తెలంగాణలో ఆహార, ఔషధాల నాణ్యతను పర్యవేక్షించేందుకు, కల్తీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు వేర్వేరుగా పనిచేస్తున్న ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ), ఔషధ నియంత్రణ (డ్రగ్స్ కంట్రోల్) విభాగాలను విలీనం చేస్తూ ఏకీకృత పాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. ఈ కొత్త సంస్థకు 'టీజీ సేఫ్' (తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్) అని నామకరణం చేసింది. ఈ మేరకు వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది.'టీజీ సేఫ్' నూతన కమిషనర్‌గా ఐపీఎస్ అధికారి అవినాశ్ మహంతిని నియమిస్తూ సాధారణ పరిపాలన శాఖ మరో జీవోను విడుదల చేసింది. ఆయన గతంలో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వర్తించారురాష్ట్రంలో ఆహార వ్యాపార కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో, నాణ్యత లేని, నకిలీ ఆహార పదార్థాలు, ఔషధాలను నిరోధించి ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం తన జీవోలో పేర్కొంది. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం-2006, డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం-1940 కింద నిబంధనల అమలు, పర్యవేక్షణను బలోపేతం చేయడమే ఈ విలీనం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేసింది. ఈ రెండు విభాగాల లక్ష్యాలు ప్రజారోగ్యం, వినియోగదారుల భద్రత, నాణ్యతా ప్రమాణాల హామీ వంటి ఉమ్మడి అంశాలతో ముడిపడి ఉన్నాయని ప్రభుత్వం వివరించింది.





ఈరోజు సిద్దిపేట జిల్లా తొగుట మండలం ,కాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య. రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్. జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్. మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షులు మంచాల యాదగిరి. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఘంటా సుదర్శన్ ఎస్సీ సంక్షేమ పథకాల అమలుకై డిమాండ్ చేస్తూ కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది



ాానకిరేకల్ పట్టణానికి చెందిన చంద్రమౌళి శర్మ (పంతులు) గారి కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..



నకిరేకల్, ఆగస్టు 16:
నకిరేకల్ పట్టణంలో శుక్రవారం శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని మొక్కు కున్నారు. ఈ వేడుకల్లో నకిరేకల్ పట్టణ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలతో మొక్కులు తీర్చుకుంటూ అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు.




సన్న వడ్ల సాగును ప్రోత్సహించేందుకు రైతులకు క్వింటాలుకు ?500 బోనస్ అందిస్తున్నాం. రైతులకు అండగా నిలుస్తూ, వారు పండించిన సన్న వడ్లను సన్నబియ్యంగా మార్చి పేద ప్రజలకు అందిస్తూ వారి ఆకలి తీర్చే బాధ్యతను ప్రభుత్వం చేపడుతోంది.
: శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి
గౌరవ పౌర సరఫరాల శాఖ మంత్రి.

# ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ

### మరియు రాష్ట్ర అధ్యక్షుడు కేదాసి మోహన్ గారి పిలుపుల మేరకు అంబేద్కర్ అభయహస్తం అమలుకై ఉద్యమిద్దాం

### చలో కోదాడ బహిరంగ సభను విజయవంతం చేద్దాం



ఎమ్మార్పీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ మాట్లాడుతూ
కోదాడ : అంబేద్కర్ అభయహస్తం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న కోదాడలో ఏమ్మార్పిస్ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించనున్నారు దీనికి సంబంధించిన కరపత్రాలను ఈరోజు కోదాడ టౌన్ హుజూర్నగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం సెంటర్లో ఎంఆర్పిఎస్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది
.మధ్యాహ్నం ఒంటి గంటకు వర్తక సంఘం ప్రాంగణంలో సభ జరుగుతుందని పేర్కొన్నారు.
సభకు మాదిగలు, దళితులు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు తరలిరావాలని పిలుపునిచ్చారు.
గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు పోరాడారని, వర్గీకరణ సాధించినప్పటికీ దళితుల సంక్షేమానికి సంబంధించిన హామీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేసి దళిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు.అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, దళితులకు ఉన్నటువంటి అసైన్డ్ ల్యాండ్స్ కు అమ్ముకునే హక్కు కల్పిస్తామని ప్రభుత్వం చేవెళ్ల ఎస్సీల డిక్లరేషన్ లో హామీ ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించి ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలి. భూమిలేని ఎస్సీ కుటుంబాలకు భూమి, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడంతో పాటు దళితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే దళితుల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. బహిరంగ సభను విజయవంతం చేసేందుకు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలుతరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్గూరి హుస్సేన్. రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం. జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు. జిల్లా కార్యదర్శి బొల్లెపోగు స్వామి. కోదాడ మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్.ఎంట నాయకులు పిడమర్తి బాబురావు. ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షులు ఏర్పుల చిన్ని. దేగ బుడగ జంగాల అధ్యక్షులు ముత్తయ్య. రాజేష్ .వంశీ. ప్రతాప్.విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకు నిలువెత్తు ప్రతిరూపం కొండా సురేఖమ్మ

### -ఆపదొస్తే అండగా ఉండే ఆపద్బాంధవురాలు..పేద ప్రజల పక్షపాతి కొండా సురేఖమ్మ

### -మంత్రి కొండా సురేఖ అమ్మకు పూల మొక్కను అందజేసి..అడ్వాన్స్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వేముల మహేందర్ గౌడ్



ఆగస్టులో రాష్ట్ర ప్రజలతో పాటు ఉమ్మడి ఓరుగల్లు జిల్లా ప్రజలకు, కొండా దంపతుల అభిమానులకు బోనాల పండుగలతో పాటు తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ, శాఖ మంత్రి కొండా సురేఖమ్మ జన్మదినం పండుగ రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా కొండా దంపతుల అభిమానులు, ప్రజలంతా సంబరంలో మునిగి తేలారు. ఆగస్టు 19న మంత్రి కొండా సురేఖమ్మ జన్మదినం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు, కొండా దంపతుల వీరాభిమాని ఆదివారం హన్మకొండలోని రామ్ నగర్ లో గల మంత్రి నివాసంలో కొండ సురేఖమ్మను మర్యాదపూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేసి, అడ్వాన్స్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ మాట్లాడారు. నిస్వార్ధ సేవకు నిలువెత్తు ప్రతిరూపం, పేద ప్రజలకు సేవ చేయడంలోనే దైవత్వం దాగి ఉందని భావించి..వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే మనసున్న మహారాణి..వీరత్వంలో ఝాన్సీ రాణి..ధీరత్వంలో ఓరుగల్లు రుద్రమదేవి..గుణంలో సీతాదేవి..రూపంలో పార్వతీ దేవి..ఓర్పులో భూమాత..ఓరుగల్లు ముద్దుబిడ్డ..వంచనగిరి ఆడబిడ్డ..నమ్ముకున్న కార్యకర్తలకు ఆపదొస్తే అండగా ఉండే ఆపద్బాంధవురాలు..పేద ప్రజల పక్షపాతి..తెలంగాణ మహిళా ఫైర్ బ్రాండ్..రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖమ్మ అని మహేందర్ గౌడ్ కొనియాడారు. ఎంత ఎదిగిన ఒదిగి ఉండే మనస్తత్వం కలిగిన కొండా సురేఖమ్మ..నమ్ముకున్న అభిమానుల కోసం ఎంతటి వారినైనా ఎదిరించే వీరత్వం కలిగిన ధీర వనిత అని, పదవుల కోసం కాకుండా..ప్రజాసేవలో నిరంతరం నిమగ్నమయ్యే కొండా దంపతులు నమ్ముకున్న వారి కోసం పదవులను సైతం తృణప్రాయంగా వదిలిపెట్టి, మంత్రి పదవిని సైతం లెక్కచేయకుండా..మంత్రి పదవికి రాజీనామా చేసిన దమ్మున్న నాయకురాలు కొండా సురేఖమ్మన్నారు. నమ్ముకున్న వారి కష్టాలను తీర్చేందుకు..వారు ఎన్నో కష్టాలను అనుభవించారన్నారు. ప్రజలకు మంచి చేయాలనే తపన తప్ప, ఎలాంటి స్వార్థం లేని నిస్వార్ధ సేవకులు కొండా దంపతులని, ఇలాంటి అరుదైన నాయకులు నేటి తరంలో ప్రపంచంలో ఎక్కడ కనుచూపు మేరలో దొరకరన్నారు. అందుకే కొండా సురేఖమ్మ-మురళీ దంపతులది భిన్నమైన నాయకత్వమని, పార్టీలు కాదు ముఖ్యం.. ప్రజాసేవ చేయడమే తమ కర్తవ్యమని భావించే..అరుదైన నాయకులు కొండా దంపతులన్నారు. అందుకే పార్టీలకతీతంగా ఆ ఇంటి గడపను తట్టే లక్షలాదిమంది సమస్యల పరిష్కారమే ఇందుకు నిదర్శనమన్నారు. పార్టీలు ఏవైనా..ప్రజలంతా తన వారేనని నమ్మే కొండా దంపతులు..ఎలక్షన్ల వరకే పార్టీలు..ఆ తర్వాత అభివృద్ధి అనే ఎజెండాతోనే ముందుకు సాగుతారన్నారు. వరంగల్ జిల్లా గ్రామీణ ప్రాంతంకు చెందిన రాధ-చంద్రమౌళి దంపతులకు జన్మించిన ఈ కోహినూర్ వజ్రం..తన భర్త కొండా మురళీ చల్లని నీడలో..పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆ పార్వతీ-పరమేశ్వరుల ఆశీస్సులతో..ప్రజల నిండు దీవెనలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని, రాష్ట్ర మంత్రిగా ప్రజలకు మరిన్ని ఉన్నతమైన సేవలను అందిస్తూ..రాజకీయ రంగంలో మరింతగా రాణించాలని ఓరుగల్లు భద్రకాళి అమ్మవారిని వేడుకున్నట్లు మహేందర్ గౌడ్ తెలిపారు.ా

# రేపటి మంత్రి గారి పర్యటనను విజయవంతం చేయండి..

### - దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పిలుపు.

**సమయం :- ఉదయం 10:30 ని.లకు.**



చేగుంట మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో కేజీబీవీ నూతన పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి గౌరవ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారు విచ్చేయనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారికి ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమానికి ఆత్మ కమిటీ చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్మన్లు, వివిధ గ్రామాల సర్పంచులు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీ నాయకులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు కోరారు.

నకిరేకల్, ఆగస్టు 16 ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత కోసం ఏర్పాటు చేసిన ఉచిత పోటీ పరీక్షల శిక్షణా శిబిరాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే, ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వేముల వీరేశం గారు ప్రారంభించారుఅన్ని రకాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు 3 నెలల పాటు ఉచితంగా శిక్షణ అందించనున్నారుఈ సమావేశంలో ఉద్దీపణ చైర్మన్ నకిరేకల్ ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే గారు మాట్లాడుతు :- ఉద్దీపన ఎడ్యుకేషనల్ ఫౌండేషన్‌ను 2015లో ప్రారంభించామని తెలిపారు. అప్పటి నుంచి పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, నకిరేకల్ పట్టణంలో ఉద్దీపణ పాఠశాల ఏర్పాటు చేసి ఉచిత విద్య అందిస్తున్నామని పేర్కొన్నారు.కరోనా సమయంలో కషాయ కేంద్రాలు, అవసరమైన కిట్ల పంపిణీ చేశామని, మృతుల అంత్యక్రియల్లో కూడా దగ్గరుండి మానవతా సేవలు అందించామని గుర్తు చేశారు.నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం, నకిరేకల్ పట్టణంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఉచిత శిక్షణ పొందుతున్న ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి పోటీ పరీక్షల్లో విజయం సాధించి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు. నిరుద్యోగ యువతకు అండగా నిలిచి, లక్ష్య సాధనకు అవసరమైన సహకారం అందిస్తామన్నారుఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారు, సీనియర్ నాయకులు పూజర్ల శంభయ్యగారు, చామల శ్రీనివాస్ గారు, నాగులవంచ వెంకటేశ్వర్లు గారు, ప్రిన్సిపల్ బెల్లి యాదయ్యగారు, ఆర్సీ రెడ్డి కోచింగ్ అధ్యాపకులు వేముల సైదులుగారు, మండల పార్టీ అధ్యక్షులు గాదగోని కొండయ్యగారు, టౌన్ అధ్యక్షులు లింగాల వెంకన్నగారు, ఉద్దీపన కోఆర్డినేటర్ చెరుకు సతీశ్ గారు మాజీ కౌన్సిలర్లు, నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వినియోగదారుల మన్ననలు పొందాలి

### ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు :16 ( అన్వేషనేత్రం):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన మస్తాన్ బిర్యానీ సెంటర్‌ను ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నూతనంగా ప్రారంభమైన మస్తాన్ బిర్యానీ సెంటర్ ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, చింతమళ్ల రమేష్, అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్,మన్నెం అరుణ మల్లేష్, ఎలిమినేటి అభినయ్, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, ఆలేటి మాణిక్యం, కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, నరేందర్ నాయుడు, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, చెంచల నిఖిల్, హోటల్ నిర్వాహకులు మస్తాన్, బాబా, బీరవోలు కరుణాకర్ రెడ్డి, మోహిన్ పాషా, బుక్క ఉపేందర్, శ్రీకాంత్,శివ, కతీఫ్, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్--చెన్నై బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా వెళ్లేలా కృషి చేస్తాం

### కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హామీ
### కేంద్ర మంత్రికి వినతి పత్రం సమర్పించిన సూర్యాపేట అఖిలపక్ష బృందం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 ( అన్వేషనేత్రం):**

ప్రతిష్టాత్మకమైన శంషాబాద్--చెన్నై బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను జాతీయ రహదారి--65 వెంట ఉన్న ప్రధాన పట్టణాల మీదుగా, సూర్యాపేట జిల్లా కేంద్రం గుండా కొనసాగించాలని కోరుతూ సూర్యాపేట అఖిలపక్ష నాయకుల బృందం ఆదివారం హైదరాబాద్‌లో కేంద్ర గనులు, బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించింది.

సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సీపీఎం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డితో పాటు అఖిలపక్ష నాయకులు కేంద్ర మంత్రిని కలిసి సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ నడపాల్సిన ఆవశ్యకతను వివరించారు.

సూర్యాపేట జిల్లా కేంద్రం జాతీయ రహదారి--65పై కీలక ప్రాంతంలో ఉండటంతో పాటు హైదరాబాద్--విజయవాడ మార్గంలో ప్రధాన వాణిజ్య, వ్యవసాయ కేంద్రంగా అభివృద్ధి చెందిందని వారు తెలిపారు. సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ నడిపితే ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వివరించారు.

**నెల రోజులుగా అఖిలపక్ష ఉద్యమం**

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కనెక్టివిటీ సాధించాలనే డిమాండ్‌తో అఖిలపక్ష నాయకులు గత నెల రోజులుగా వివిధ రూపాల్లో ఉద్యమాలు నిర్వహిస్తున్నారని మల్లు లక్ష్మి, మల్లు నాగార్జున రెడ్డి కేంద్ర మంత్రికి వివరించారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రైతులు, ప్రజలకు వేగవంతమైన రవాణా సౌకర్యం అందించడంతో పాటు సూర్యాపేట ప్రాంత అభివృద్ధికి బుల్లెట్ ట్రైన్ ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

**సానుకూలంగా స్పందించిన కిషన్ రెడ్డి**

అఖిలపక్ష బృందం సమర్పించిన వినతి పత్రాన్ని స్వీకరించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ప్రజా ప్రయోజనాలు, ప్రాంతీయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని మంత్రి పేర్కొన్నట్లు తెలిపారు.రైల్వే ప్రాజెక్టుల పురోగతితో పాటు భూసేకరణ తదితర అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని కిషన్ రెడ్డి వివరించినట్లు నాయకులు తెలిపారు. ఈ అంశాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో కూడా మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.శంషాబాద్--చెన్నై బుల్లెట్ ట్రైన్ కారిడార్ జాతీయ రహదారి--65 వెంట, సూర్యాపేట పట్టణం మీదుగా సాగేలా తన వంతు పూర్తి కృషి చేస్తానని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి హామీ ఇచ్చినట్లు అఖిలపక్ష నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక







### ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 16 (అన్వేషనేత్రం):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని 48వ వార్డులో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న ఆహ్వానం మేరకు శ్రీ కోట మైసమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏఐసీసీ సభ్యులు లిరాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు లిపోతు భాస్కర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న తెలంగాణ సంస్కృతికి బోనాల పండుగ ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని పేర్కొన్నారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలవడం మన సంప్రదాయంలో ఎంతో విశిష్టమైనదని తెలిపారు.

అమ్మవారి చల్లని ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో శాంతి, సంతోషం, సౌభాగ్యం వెల్లివిరియాలని, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండటంతో పాటు నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు.

ప్రజలందరూ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సర్వోత్తమ్ రెడ్డి కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్ ఈర్ల వాసు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ జెడ్పీటిసి చింతమళ్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్,మన్నెం అరుణ మల్లేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా సేవదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, కాంగ్రెస్ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, నరేందర్ నాయుడు, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, చెంచల నిఖిల్, అబ్బాస్, గుగులోత్ నాగు నాయక్, పడిదల రవి, గుణగంటి సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీ పోటీలో భజరంగ్ ప్రసాద్‌కు ద్వితీయ బహుమతి

### జాతీయ, రాష్ట్ర స్థాయిలో 82 పురస్కారాలతో అరుదైన గుర్తింపు

**నల్లగొండ, ఆగష్టు 16 (అన్వేషనేత్రం):**





ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్టుల సంఘం నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీల్లో నల్లగొండ జిల్లా సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది భజరంగ్ ప్రసాద్ ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ఆయనకు నగదు పురస్కారాన్ని కూడా అందించనున్నట్లు సంఘం అధ్యక్షుడు ఏ. గంగాధర్, ప్రధాన కార్యదర్శి కే.ఎన్. హరి ఒక ప్రకటనలో తెలిపారు. ఫోటో జర్నలిజంలో భజరంగ్ ప్రసాద్ చూపుతున్న ప్రతిభ, సామాజిక అంశాలపై ఆయనకున్న అవగాహన, సృజనాత్మకతకు ఈ పురస్కారం మరో గుర్తింపుగా నిలిచింది. ఆయన ఛాయాచిత్రాల్లో సంఘటనలను యథాతథంగా చూపించడమే కాకుండా, వాటి వెనుక ఉన్న భావోద్వేగం, సామాజిక సమస్యలు, ప్రజల జీవన పరిస్థితులు ప్రతిబింబిస్తాయి. సమకాలీన అంశాలను కళ్లకు కట్టినట్లు ఆవిష్కరించడంలో ఆయన ప్రత్యేకత చాటుకున్నారు. కంది భజరంగ్ ప్రసాద్ ఇప్పటివరకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో 82 పురస్కారాలు అందుకున్నారు. సామాజిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలతో పాటు ప్రజా సమస్యలకు సంబంధించిన అనేక సంఘటనలను తన కెమెరాలో బంధించి ప్రశంసలు పొందారు. ఒక సంఘటనను మాత్రమే కాకుండా, దాని వెనుక దాగిన భావాన్ని, మనుషుల అనుభవాలను ప్రేక్షకులకు చేరవేయడమే ఉత్తమ ఫోటో జర్నలిజమని తన చిత్రాల ద్వారా చాటుతున్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలో ద్వితీయ బహుమతి సాధించడంతో భజరంగ్ ప్రసాద్‌ను జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు, వివిధ రంగాల ప్రముఖులు అభినందించారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో 82 పురస్కారాలు సాధిస్తూ నల్లగొండ జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ పురస్కారం తన ఫోటో జర్నలిజం ప్రయాణంలో మరింత ఉత్సాహాన్ని ఇస్తుందని, భవిష్యత్తులో సామాజిక స్పృహను ప్రతిబింబించే మరింత నాణ్యమైన ఛాయాచిత్రాలను అందించేందుకు స్ఫూర్తినిస్తుందని భజరంగ్ ప్రసాద్ తెలిపారు.



మహబూబ్ నగర్ అంబేద్కర్ చౌరస్తాకు మన ం ఎ డిపార్ట్మెంట్ జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు మండలా అధ్యక్షులు మరియు టీమ్ మరియు టౌన్ టీమ్ విలేజ్ టీమ్ ప్రతి ఒక్కరు మన జాతి అభిమానులు మన కుల సంఘాల వాళ్ళు రేపు అనగా 17/08/2026 రోజు 9గంటలకు ప్రతి ఒక్కరు కచ్చితంగా రావాలి మన జాతి గౌరవం మనకు ముఖ్యం ఎకడ ఉన్న మన కులం మారదు మనం రక్త సంబధికులం మనం చేసే పనులు బట్టి మనకు కులాల పేరులు వచ్చినవి మన జాతీయ స్థాయిలో ఉన్న వ్యక్తి గురించి ఆవిధంగా చేస్తే మన గురించి ఏవిధంగా వాళ్ళ మనసులో ఉందో గమనించండి మన దగ్గర డబ్బు లేకపోవచ్చు కానీ మన దగ్గర జనం ఉన్నారు మన దగ్గర ఓటు అనే ఆయుధం ఉంది మరిచి పోవదు మిత్రులారా మనం జన బలం పెద్దగా ఉన్న పెద్ద కులం మన 59కులాల కులం ం ఎ షెడ్యూల్ కు కులం అన ఆత్మ గౌరవ నిరసన దయ చేసి ప్రతి ఒక్కరు రాగలరు ం ఎ డిపార్ట్మెంట్ కాంగ్రెస్ జై కాంగ్రెస్ జై 59 కులాలు జై షెడ్యూల్ క్యాస్ట్.

ఇట్లు.

ా ఎ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ పసుల రాజు గారు



సంగారెడ్డి లో జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమ సభకు కాట శ్రీనన్న గారి ఆధ్వర్యంలో పటాన్చెరు నియోజకవర్గం ముత్తంగి డివిజన్ నుండి భారీ ఎతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సభలో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిలుగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు, రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజా నరసింహ గారు, ఉత్తమ్ కూమర్ రెడ్డి గారు, వివేక్ వెంకట స్వామి గారు పాల్గొని,ప్రతి పేదవాడి ఇంటికి సన్నబియ్యం అందిస్తూ, ఎవ్వరూ ఆకలితో అలమటించకూడదన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది, అందులో బాగంగానే సంగారెడ్డి టౌన్ లో జగ్గారెడ్డి గారి ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు,దండోరా నరసింహా టీపీసీసీ స్టేట్ కన్వీనర్ ాజడిపార్ట్మెంట్

# శ్రావణ తొలి ఆదివారం ముత్యాలమ్మకు ఘనంగా బోనాలు



**నల్లగొండ, ఆగష్టు 16 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

శ్రావణ మాసం తొలి ఆదివారం సందర్భంగా రామగిరిలోని ముత్యాలమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. అర్చకుడు అంజయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రావణ తొలి ఆదివారం కావడంతో వందలాది మంది మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వచ్చిన భక్తులు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల సమర్పణతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. కార్యక్రమంలో 47వ డివిజన్ కార్పొరేటర్ అబ్బగోని కవితా రమేష్, నాగరాజు, సుమతమ్మ, కళావతి, పవన్, గౌతమ్, సాయి తదితరులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



# హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర వేడుక

**హైదరాబాద్, ఆగస్టు, 15:**

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆవరణలో శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎస్. విజయకుమార్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రమేష్ వరికుప్పల, ఉపాధ్యక్షులు ఏ. రాజేష్ ,జాయింట్ సెక్రెటరీలు చిలుకూరి హరిప్రసాద్, వర్ధిల్లి బాబురావు, కోశాధికారి రమేష్ వైట్ల, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల సత్తిబాబు, వనం నాగరాజు, శిగ శంకర్ గౌడ్, ఎన్. ఉమాదేవి , రచన ముడింబి, అమిత్ బట్టు,సీనియర్ జర్నలిస్టులు, చిన్నపత్రికల సంఘం నేతలు యూసుఫ్ బాబు, అగస్టీన్, గొళ్ళ రమేష్ ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. స్వతంత్ర సాధన కోసం పోరాటం చేసిన త్యాగధనుల సేవలను ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ పాలకమండలి గుర్తు చేసింది. జాతీయ నేతల స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయకుమార్ రెడ్డి, రమేష్ వరికుప్పల అన్నారు. ఫెడరేషన్ ఆఫ్ ప్రెస్ క్లబ్ ఇండియా తొలిసారిగా హైదరాబాదులో మీడియా స్వేచ్ఛ-జర్నలిస్టుల రక్షణపై ఈనెల 22, 23వ తేదీల్లో భారీ కాన్ క్లేవ్ నిర్వహించనున్నట్టు విజయకుమార్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. దేశంలోని ప్రెస్ క్లబ్ ల నేతలు ప్రముఖ సీనియర్ జర్నలిస్టులు ఈ రెండు రోజుల జాతీయ సదస్సులో పాల్గొంటారని విజయకుమార్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ రెండు రోజుల జాతీయ సదస్సును విజయవంతం చేయడానికి సన్నాహాలు ప్రారంభించినట్లు వివరించారు.




హల్ద్వానీ ఘటనను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రం లో నిరసన ధర్నా చేపట్టాలని పిలుపునివ్వడం జరిగింది

డిసీసీ కార్యవర్గానికి మరియు మండల అధ్యక్షులకి మరియు ఎస్సీ డిపార్ట్మెంట్ మండల అధ్యక్షులకు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులందరికీ నమస్కారాలతో తెలియజేయునది ఏమనగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారికి జరిగిన అవమానాన్ని ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ డిపార్ట్మెంట్ తరపున సోమవారం రోజు జిల్లా కేంద్రాలలో నిరసన ధర్నా కార్యక్రమాలు కచ్చితంగా నిర్వహించాలని

టీపీపీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు మరియు టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు పిలుపునిచ్చారు.లి

కావున వారి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా లో కూడా ధర్నా కార్యక్రమం నిర్వహించాలని లిలిశివసేన రెడ్డి –డీసీసీ అధ్యక్షులు వనపర్తి జిల్లా , మరియు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గారి ఆదేశాలతో

మల్లు రవి – ఎంపీ నాగర్ కర్నూల్ గారు,

జూపల్లి కృష్ణారావు – తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గారి,

జిల్లెల చిన్నారెడ్డి – తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు గారు ,

వాకిటి శ్రీహరి – తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు గారు,

తూడి మేఘారెడ్డి – శాసనసభ్యులు వనపర్తి గారు ,

జి . మధుసూదన్ రెడ్డి – శాసన సభ్యులు దేవరకద్ర గార్లలిలిఆదేశాల మేరకు ధర్నా కార్యక్రమం మన వనపర్తి జిల్లాలో కూడా ఈ ధర్నా కార్యక్రమం ఉంటుంది కాబట్టి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం మరియు మున్సిపల్ చైర్మన్ లు , కౌన్సిలర్స్ మరియు సర్పంచులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మరియు మునిసిపల్ టౌన్ అధ్యక్షులు మరియు యువజన కాంగ్రెస్ , ఎన్ ఎస్ యు ఐ , మహిళా కాంగ్రెస్ నాయకులు హాజరయ్యి ఈ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు అని మనవి



## సర్దార్ గౌతు లచ్చన్న జీవితం ఉద్యమమే ఊపిరి జయంతి శుభాకాంక్షలు

(16-08-2026)

పనికర కృష్ణ బహుజన

ఉద్యమాల రౌతు..
మన గౌతు..
గళం విప్పితే గర్జనే..
పిడికిలి బిగిస్తే పిడుగే..
మండే నిప్పు కణిక
నడిచే అగ్నిగోళం...
పోరాటమే పథం..
దీనాజనోద్ధరణే శపథం..
లక్ష లక్షణాల లచ్చన్న..
వ్యవస్థల ప్రక్షాళనే నీ దీక్షన్నా!

సువిశాల భారతావనిలో
సర్దార్..
తెల్లదొరల
గడగడలాడించిన కొదమసింహం
లచ్చన్న పేరెత్తితేనే
దుష్టపాలకుల
గుండె గుభేల్..
పేరుకు ముందు సర్దార్..
నిరంకుశ విధానాల పాలి
ఖబడ్దార్.

పాలకులపై తిరుగుబాటుకు
ఉద్యమమే
లచ్చన్న మాధ్యమం..
ఆమాత్య పదవినీ
చెయ్యలేదు లెక్క..
రాజీ పడకే రాజీనామాలు.
దౌర్జన్యాలకు నిరసనగా
పంచనామాలు!

విప్లవం నేర్పని విద్య..
అనుకున్నాడేమో మిధ్యని..
నేర్చుకున్న నాలుగక్షరాలే
పోరాట లక్షణాలై..
ప్రసంగాల అక్షరలక్షలై..
మాటే తూటాగా
దేశాన్ని ఉగ్రూతలూగించిన
గర్జనే అతను

ఓ సర్దార్ గౌతులచ్చన్నా..
ఆధునిక భారతంలో
నీది కర్ణుని కథ..
ధర్మజుని వ్యధ..
భీముని క్రోధ..
భీష్ముని బాధ..
కృష్ణుడి గాథ..
ఇన్ని గొప్ప లక్షణాలున్న
నిన్ను కని..గని
మురిసింది వసుధ
పనికిర కృష్ణ బహుజన జై భీమ్ ఆర్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు

# ఎల్‌నినో ప్రభావంతో వరి
# సాగుకు స్వస్తి.. ప్రత్యామ్నాయ పంటలే మేలు

**నల్లగొండ,ఆగస్టు 16 (అన్వేషనేత్రం):**

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటు కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు వరి సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా తగ్గించి పప్పుదినుసులు, నూనెగింజలు, చిరుధాన్యాల వంటి తక్కువ నీటితో సాగయ్యే మెట్ట పంటల వైపు మళ్లాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి అల్దాస్ జానయ్య సూచించారు. నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల నీటిపై ఆశలు పెట్టుకుని కొత్తగా వరి నాట్లు వేయొద్దని స్పష్టం చేశారు. ఇప్పటికే నారు పోసుకున్న రైతులు పరిస్థితిని బట్టి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. నల్లగొండ పట్టణంలోని డైనింగ్ హాల్‌లో ఆదివారం వ్యవసాయ రంగంపై ఎల్‌నినో ప్రభావం, పంటల మార్పిడి, రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై రైతు సంఘం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే ప్రస్తుతం 10--12 శాతం లోటు ఉందని, ఎనిమిది జిల్లాల్లో ఈ లోటు 30 శాతం వరకు చేరిందని తెలిపారు. ఎల్‌నినో కొత్త పరిణామం కాదు: గత 30 ఏళ్లలో దాదాపు ఆరు ఎల్‌నినో సంవత్సరాలను ఎదుర్కొన్నామని, ఇది కొత్త పరిణామం కాదని జానయ్య పేర్కొన్నారు. ఈసారి సంభవించే నష్టాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాలు, వ్యవసాయ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టడం మంచి పరిణామమన్నారు. వర్షాలు తగ్గాయని రైతులు ఆందోళన చెందకుండా పరిస్థితిని అవకాశంగా మలుచుకుని పంటల వైవిధ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. వరి విస్తీర్ణం తగ్గించాలి: రాష్ట్రంలో అవసరానికి మించి వరి ఉత్పత్తి జరుగుతోందని, సాగు విస్తీర్ణం కూడా గణనీయంగా పెరిగిందని తెలిపారు. బోర్ల సంఖ్య పెరగడంతో భూగర్భ జలాల వినియోగం అధికమైందన్నారు. ఈ ఏడాది వర్షాలు తగ్గడంతో జలాశయాల్లో నీటి నిల్వలు పడిపోయాయని, భవిష్యత్తులో భూగర్భ జలాలు మరింత తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వరి సాగుకు అధికంగా నీరు, రసాయన ఎరువులు అవసరమవుతాయని చెప్పారు. నీటి వనరులను కాపాడుకోవాలంటే పంటల మార్పిడి తప్పనిసరన్నారు. నాలుగు ఎకరాల్లో వరి సాగు చేసే రైతు కనీసం రెండు ఎకరాల్లో పప్పుదినుసులు, నూనెగింజలు లేదా ఇతర మెట్ట పంటలు సాగు చేయాలని సూచించారు. సాగర్ నీటిపై ఆశలు వద్దు: నాగార్జునసాగర్‌లో ఈసారి పూర్తి స్థాయిలో నీరు చేరే అవకాశాలు తక్కువగా ఉన్నాయని జానయ్య తెలిపారు. గత రెండు నెలలుగా ప్రభుత్వం, వ్యవసాయ విశ్వవిద్యాలయం, నీటిపారుదల శాఖ రైతులను అప్రమత్తం చేస్తున్నాయని చెప్పారు. ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను రైతు వేదికల్లో అందుబాటులో ఉంచడంతో పాటు విత్తన మేళాలు నిర్వహించినట్లు వివరించారు. అయినప్పటికీ సాగర్ నీరు వస్తుందన్న ఆశతో కొందరు రైతులు వరి నారు పోసుకున్నారని తెలిపారు. బావులు, బోర్లు ఉన్న ప్రాంతాల్లో కొంత మేర పంటను కాపాడుకునే అవకాశం ఉన్నప్పటికీ కేవలం



సాగర్ నీటిపైనే ఆధారపడిన వరి సాగుకు ప్రస్తుత పరిస్థితులు అనుకూలంగా లేవన్నారు. ఇక కొత్తగా నాట్లు వద్దు: ఇకపై కొత్తగా వరి నాట్లు వేయొద్దని జానయ్య స్పష్టం చేశారు. ఇప్పటికే నారు పోసుకున్న రైతులు వాతావరణం, నీటి లభ్యతను గమనించి నిర్ణయం తీసుకోవాలన్నారు. కేవలం సాగర్ నీటిపై ఆధారపడి నాట్లు వేస్తే చివరి దశలో నీటి కొరతతో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వాతావరణ పరిస్థితుల ప్రకారం సెప్టెంబరు వరకు ఇదే తరహా పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందన్నారు. హిందూ మహాసముద్ర ద్విధ్రువ స్థితి (ఐఓడీ) సానుకూలంగా మారితే ఎల్‌నినో ప్రభావం కొంత తగ్గి వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. అయితే అటువంటి వర్షాలు వచ్చినా ప్రస్తుత వానాకాలం వరి పంటకు కాకుండా రెండో పంట లేదా ముందస్తు యాసంగికి ఉపయోగపడే అవకాశమే ఎక్కువగా ఉందన్నారు. ప్రకృతిని మార్చలేం.. ప్రత్యామ్నాయమే మార్గం: సాగర్ నుంచి నీరు రాకపోవడం ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేస్తున్నది కాదని, ప్రస్తుత పరిస్థితులు ప్రకృతి ఆధారితమైనవని జానయ్య పేర్కొన్నారు. ప్రకృతి అనుకూలించని సమయంలో పరిస్థితులను అర్థం చేసుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. పప్పుదినుసులు, నూనెగింజలు, చిరుధాన్యాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు కొంత ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎల్‌నినోను కేవలం సంక్షోభంగా కాకుండా పంటల వైవిధ్యాన్ని పెంచుకునే అవకాశంగా చూడాలని రైతులకు పిలుపునిచ్చారు. వర్షాభావ పరిస్థితులపై రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం, వ్యవసాయ శాఖ, రైతు సంఘాలు, వ్యవసాయ విశ్వవిద్యాలయం మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పంటల మార్పిడి తప్పనిసరి: జూలకంటి: ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపట్టాలని అఖిల భారత కిసాన్‌సభ కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. ప్రాజెక్టుల్లో నీటి లభ్యత, వర్షపాతాన్ని అంచనా వేసుకుని తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. నల్లగొండలో రైతు మహాసభ చారిత్రాత్మకం: అఖిల భారత కిసాన్‌సభ 36వ మహాసభను నల్లగొండలో నిర్వహించడం చారిత్రాత్మక నిర్ణయమని జూలకంటి అన్నారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నల్లగొండ కేంద్రంగా నిలిచిందని, వేలాది మంది రైతులు ప్రాణత్యాగాలు చేసిన చారిత్రక ప్రాంతమని గుర్తుచేశారు. ఆ పోరాట ఫలితంగా భూ పంపిణీ, వెట్టిచాకిరీ రద్దు వంటి కీలక మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి సుమారు 1,500 మంది రైతు ప్రతినిధులు నాలుగు రోజులపాటు మహాసభలో పాల్గొంటారని చెప్పారు. నవంబరు 15న లక్ష మంది రైతులతో ర్యాలీ: మహాసభను కేవలం ప్రతినిధులతో నిర్వహించి తీర్మానాలు చేసే కార్యక్రమంగా కాకుండా రైతాంగాన్ని పెద్దఎత్తున కదిలించేలా నిర్వహించాలని నిర్ణయించినట్లు జూలకంటి తెలిపారు. నవంబరు 15న లక్ష మంది రైతులతో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇంటికో వ్యక్తి, గ్రామానికో బస్సు లేదా రెండు ట్రాక్టర్లు తరలించేలా రైతులను సమీకరించాలని పిలుపునిచ్చారు. రాబోయే మూడు నెలల్లో రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించాలని కోరారు. రైతుల సహకారంతోనే మహాసభ నిర్వహించాలన్నది తమ నిర్ణయమన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 1.30 లక్షల రైతు కుటుంబాలను నేరుగా కలవడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మరో రెండు లక్షల కుటుంబాలను సంప్రదించనున్నట్లు తెలిపారు. మహాసభకు అవసరమైన బియ్యం, కూరగాయలు, పప్పులు తదితర సరుకులతో పాటు ఆర్థిక సహకారం అందించాలని రైతులను కోరారు. గిట్టుబాటు ధరకు చట్టం తేవాలి: రైతులు రికార్డు స్థాయిలో పంటలు పండిస్తున్నా గిట్టుబాటు ధర లభించక నష్టపోతున్నారని జూలకంటి ఆవేదన వ్యక్తం చేశారు. పంటకు ధర నిర్ణయించే అధికారం రైతుకు లేకపోవడం ప్రధాన సమస్యగా మారిందన్నారు. పెరుగుతున్న ఉత్పత్తి వ్యయాలు, మార్కెట్ ధరలకు అనుగుణంగా రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా పార్లమెంటులో ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కల్తీ విత్తనాలు, ఎరువులు, ఎరువుల కొరత, బ్యాంకు రుణాల సమస్యలు రైతులను తీవ్రంగా వేధిస్తున్నాయని తెలిపారు. రైతుల సమస్యలపై అఖిల భారత కిసాన్‌సభ మహాసభలో విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. రైతుల సంక్షేమమే దేశాభివృద్ధికి పునాదని జూలకంటి పేర్కొన్నారు. రైతులు సంక్షేమంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని, వ్యవసాయ రంగం దెబ్బతింటే దాని ప్రభావం మొత్తం ఆర్థిక వ్యవస్థపై పడుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా రైతుల సమస్యలపై పోరాటాలు కొనసాగుతున్నాయని, రైతాంగాన్ని ఐక్యంగా కదిలించి హక్కుల సాధనకు ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నల్లగొండలో తొలిసారిగా నిర్వహిస్తున్న అఖిల భారత రైతు మహాసభను విజయవంతం చేసేందుకు రైతులు, ప్రజా ఉద్యమాల నాయకులు, కార్యకర్తలు సహకరించాలని పిలుపునిచ్చారు. సదస్సులో విశ్రాంత ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకుడు బొంతల చంద్రారెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వీరపల్లి వెంకటేశ్వర్లు, కందాల ప్రమీల, బండ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# అన్నకు రాఖీ.. ఆత్మీయతకు ప్రతీక!

**పరకాల సభలో సీఎం రేవంత్‌రెడ్డిగారికి రాఖీ కట్టిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

పరకాలలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభలో ఆత్మీయత, అనుబంధం వెల్లివిరిసింది. రక్షాబంధన్ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ వేడుక సభా ప్రాంగణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.రాఖీ కట్టి ముఖ్యమంత్రి గారికి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ



డా.కడియం కావ్య.. తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి తనకు అన్నగా అండగా నిలుస్తూ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని రంగాల్లో సహకారం అందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు.రక్షాబంధన్ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు అమెరికా పర్యటనలో ఉండనున్న నేపథ్యంలో, పరకాల వేదికగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆయనకు ముందుగానే రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టిన ఈ ఆత్మీయ దృశ్యం సభకు వచ్చిన ప్రజలు, కాంగ్రెస్ శ్రేణుల్లో ప్రత్యేక ఉత్సాహాన్ని నింపింది. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచిన ఈ ఘట్టం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# జిల్లాలో బీజేపీ బలోపేతానికి కృషి

**బీజేపీ జిల్లా కార్యదర్శి చిల్లంచర్ల అభి**

**ప్రజాశక్తి ఆగస్ట్ 16 నల్గొండ :**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు వర్తించేల, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజల పక్షాన పాలక వర్గాలను ప్రశ్నిస్తూ... జిల్లాలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని బీజేపీ జిల్లా కార్యదర్శిగా నియామకమైన చిల్లంచర్ల అభి వెల్లడించారు. జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి నుంచి నియామక పత్రం అందుకున్న అనంతరం ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. స్వయంసేవక్, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, భారతీయ జనతా యువమోర్చా పట్టణ, అసెంబ్లీ కన్వీనర్ గా అదేవిధంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, రాష్ట్ర అధికార ప్రతినిధిగా కీలకంగా పనిచేసిన అనంతరం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శిగా తనకు అప్పగించిన బాధ్యతను పార్టీ పెద్దల ఆదేశాల మేరకు అందర్నీ సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు నడిపిస్తామని చెప్పారు. బీజేపీ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు దక్కిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని చిల్లంచర్ల అభి తెలిపారు.



# కరెంట్ షాక్‌తో కార్పొరేషన్ కార్మికుడికి బ్రెయిన్ డెడ్

**చాటింపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో వీధిలైట్ల ఏర్పాటు పనులు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడిన కార్పొరేషన్ కార్మికుడు భూక్యా జయరాం చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయినట్లు కుటుంబ సభ్యులు, బంధువులు తెలిపారు.కొత్తగూడెంలో వీధిలైట్ల పనులు నిర్వహిస్తున్న సమయంలో జయరాం విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే ఖమ్మంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే పరిస్థితి విషమించడంతో బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు వెల్లడించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అధికారుల నిర్లక్ష్యమే కారణమంటూ బంధువుల ఆరోపణజయరాం కుటుంబ సభ్యులు, బంధువులు కార్పొరేషన్ అధికారుల తీరుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్‌లో జయరాంకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించకపోవడం, ప్రమాదం అనంతరం మెరుగైన వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించడంతోనే పరిస్థితి విషమించిందని వారు ఆరోపిస్తున్నారు.తమ కుటుంబ సభ్యుడి పరిస్థితిపై సమాచారం కోసం గత రెండు రోజులుగా కార్పొరేషన్ సిబ్బందికి ఫోన్లు చేస్తున్నప్పటికీ ఫోన్లు ఎత్తడం లేదని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. దీంతో జయరాం కుటుంబం తీవ్ర ఆవేదనలో ఉందని బంధువులు తెలిపారుజయరాం కుటుంబానికి ప్రభుత్వం, కార్పొరేషన్ అధికారులు తక్షణమే అండగా నిలిచి, కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించాలని, ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

# మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం

**చాటింపు పాల్వంచ:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు +.ూ.వీం.చీశీ.3, 4 ప్రకారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీ పి. రాజారావు తెలిపారు.

ఆగస్టు 17, 2026 సోమవారం నుంచి ప్రతి మండలంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నారు. పాల్వంచ మండల ప్రజావాణి కార్యక్రమం ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలు, ఫిర్యాదులు,



వినతులను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులు వాటిని పరిశీలించి సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నారు.

ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా సకాలంలో హాజరై, తమ శాఖకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో శ్రీ పి. రాజారావు సర్క్యులర్ ద్వారా సూచించారు.

ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ప్రజలు తమ సమస్యలు, వినతులను ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.



సీఎం రేవంత్ రెడ్డి ములుగు పర్యటన నేపథ్యంలో మేడారం సమ్మక్క--సారలమ్మ తల్లులను దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారి ములుగు పర్యటన నేపథ్యంలో



పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు శ్రీ మేడారం సమ్మక్క--సారలమ్మ తల్లులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవార్ల ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు



సాగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఆలయ పూజారుల ఆశీర్వాదాలు స్వీకరించారు.









వన దేవతలు సమ్మక్క -- సారలమ్మ సన్నిధిలో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు వితంతువులు, ఒంటరి మహిళలకు చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ములుగు జిల్లా పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి గారు సమ్మక్క --సారలమ్మ గద్దెలను దర్శించుకున్నారు.ప్రత్యేక పూజా కార్యక్రమం మొక్కులో భాగంగా సమ్మక్క సారలమ్మలకు నిలువెత్తు బంగారం సమర్పించారు. ఆలయం ప్రాంగణంలో మొక్కను నాటారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా గిరిజన పూజారులు డోలు వాయిద్యాలు, గిరిజన సంప్రదాయాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానికంగా అర్హులైన వితంతు, ఒంటరి మహిళలకు పింఛన్లను పంపిణీ చేసి రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేసే కార్యక్రమానికి లాంఛనంగా శ్రీకారం చుట్టారు. మేడారానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాగునీటి ప్లాంట్‌ను ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు. భక్తులకు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉండేలా అవసరమైన ర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు.ఆలయ ప్రాంగణంలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులతో ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. మహిళా సంఘాలు చేపడుతున్న కార్యక్రమాలు, వారి ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దనసరి అనసూయ సీతక్క గారు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, విప్ రామచంద్ర నాయక్ గారు, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి గారు, పోరిక బలరాం నాయక్ గారు, కడియం కావ్య గారు, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి గారు, గండ్ర సత్యనారాయణ రావు గారు, నాయని రాజేందర్ రెడ్డి గారు, కోరం కనకయ్య గారు, పాయం వెంకటేశ్వర్లు గారు, తెల్లం వెంకట్రావు గారు, జారే ఆదినారాయణ గారు, మురళి నాయక్ గారు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో పొగాకు మాఫియా సామ్రాజ్యం.. నిరుపేదల జేబులకు నిత్యం చిల్లు!

**?అన్నపురెడ్డిపల్లి మండలంలో నిబంధనలకు తిలోదకాలు.. గిరిజనుల ప్రాణాలతో చెలగాటం**

**?ఎమ్మార్పీకి మించి అడ్డగోలు వసూళ్లు.. మార్కెట్‌ను ముంచెత్తుతున్న నాసిరకం బ్రాండ్లు**

**?చోద్యం చూస్తున్న తూనికలు, కొలతలు, రెవెన్యూ యంత్రాంగం.. నివురుగప్పిన నిప్పులా ప్రజా ఆగ్రహం**

**?అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 16**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన అన్నపురెడ్డిపల్లి మండలంలో 'పొగాకు మాఫియా' అడ్డగోలు దందా తారాస్థాయికి చేరింది. చట్టాలను, నిబంధనలను కాలరాస్తూ అమాయక గిరిజనులు, శ్రామికుల బలహీనతలే ఆసరాగా సాగుతున్న ఈ ఆర్థిక, ఆరోగ్య దోపిడీ పల్లెసీమలను అతలాకుతలం చేస్తోంది. మారుమూల గ్రామాలను టార్గెట్ చేసుకుని సాగుతున్న ఈ నయా రాకెట్ వెనుక పెద్దల ప్రమేయం ఉందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నా, బాధ్యత గల అధికార యంత్రాంగం మాత్రం మొద్దునిద్ర వీడకపోవడం సర్వత్రా విస్మయం గొలుపుతోంది.

**ఎమ్మార్పీకి పాతర.. నిరుపేదల చెమటార్జనకు గండి!**

మండలంలోని ప్రతీ గ్రామంలోనూ సిగరెట్ ప్యాకెట్ల విక్రయాలు నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా సాగుతున్నాయి. ప్యాకెట్లపై స్పష్టంగా ముద్రించిన గరిష్ట చిల్లర ధర (వీ=ూ) కంటే రూ.5 నుంచి రూ. 10 వరకు అదనంగా వసూలు చేస్తూ బాహాటంగానే దోపిడీకి పాల్పడుతున్నారు.

**?సూత్రధారులు ఎవరూ? ఈ అదనపు వసూళ్ల పర్వం వెనుక ప్రధాన డిస్ట్రిబ్యూటర్ల సిండికేట్**



**కృత్రిమ కొరత సృష్టిస్తోందా? లేక స్థానిక కిరాణా వ్యాపారుల అతిలాభాపేక్ష కారణమా? అనేదానిపై తీవ్రమైన సందిగ్ధత నెలకొంది.**

?బలివుతున్నది ఎవరు? పూట గడవని నిరుపేద కూలీలు, గిరిజన యువత ఈ అదనపు ధరల మోసానికి నిత్యం బలవుతూ తమ చెమటోడ్చిన సంపాదనను పోగొట్టుకుంటున్నారు.

**?ప్రాణాలతో చెలగాటం.. మార్కెట్‌లోకి 'విషపూరిత' బ్రాండ్లు**

అసలైన, నాణ్యమైన బ్రాండ్ల ముసుగులో ఎక్కడా పేరు లేని, అత్యంత నాసిరకం, నిషేధిత లోకల్ పొగాకు ఉత్పత్తులను గ్రామీణ మార్కెట్లలో విచ్చలవిడిగా డంప్ చేస్తున్నారు. ఏమాత్రం నాణ్యతా ప్రమాణాలు లేని, రసాయనాలతో కూడిన ఈ హానికర పదార్థాలను సేవిస్తున్న స్థానికులు ఊపిరితిత్తుల తీవ్రమైన వ్యాధులు, శ్వాసకోశ రుగ్మతల బారిన పడుతున్నారు. యువతను వ్యసనాల ఊబిలోకి నెట్టేస్తున్న ఈ నాసిరకం సిగరెట్ల సరఫరాపై తక్షణమే ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉంది.

**?అధికారుల మౌనం.. అక్రమార్కులకు వరం!**

చట్టప్రకారం ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ విక్రయించినా కఠిన చర్యలు తీసుకోవాల్సిన తూనికలు, కొలతల శాఖ అధికారులు ఇటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. మండలంలో ఇంత బహిరంగంగా దోపిడీ జరుగుతున్నా సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోకపోవడం వెనుక ఆంతర్యమేమిటనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల ఉదాసీన వైఖరి, పర్యవేక్షణ లోపమే అక్రమార్కులకు అండగా మారుతుందనే విమర్శలు బలపడుతున్నాయి.

**?వెంటనే ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి**

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి, అన్నపురెడ్డిపల్లి మండలంలో ప్రత్యేక తనిఖీ బృందాలను రంగంలోకి దించాలి. హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్లు, కిరాణా దుకాణాలపై ఆకస్మిక దాడులు నిర్వహించి, ఎమ్మార్పీ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై, నాసిరకం సిగరెట్లను విక్రయిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాలు, స్థానిక ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.



**సీఎం రేవంత్‌రెడ్డిగారికి ఘన స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారుములుగు జిల్లా మేడారం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘన స్వాగతం పలికారు. మేడారం హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి ఆత్మీయంగా స్వాగతించారు.అనంతరం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్ గారికి ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు.**



**ఈరోజు వీర్లపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్రెడ్డి కోటిరెడ్డి మేనల్లుడు పగిడపాటి రాజేష్ రెడ్డి (బి ఎల్ ఆర్ వీరఅభిమాని) అన్న మీద అభిమానంతో ఈరోజు క్యాంప్ ఆఫీసులో రాజేష్ రెడ్డి జన్మదిన వేడుకలు సాలువతో హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నగారు...,??????????**

**ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల అధ్యక్షుడు కొర్ర నాగు నాయక్, దిరావత్ రవితేజగారు, మాజీ సర్పంచ.బంటు కిరణ్ గారు, మరియు టీూ= బ్రదర్స్ పాల్గొన్నారు**

## పాల్వంచ విద్యార్థి మిథున్ రాజ్‌కు అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానం



**చాటింపు పాల్వంచ : హైదరాబాద్‌లో ఆగస్టు 1,**

2026న నిర్వహించిన తైక్వాండో, కరాటే, కుంగ్‌ఫూ అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్‌లో పాల్వంచకు చెందిన విద్యార్థి ఎం. మిథున్ రాజ్ అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించాడు. ఈ పోటీల్లో మిథున్ రాజ్ రెండు ప్రథమ పతకాలను గెలుచుకోవడం విశేషం. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని రాహుల్ గాంధీ నగర్‌లో నిర్వహించిన అభినందన కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై మిథున్ రాజ్‌ను అభినందించారు. విద్యార్థులు, యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుండాలని, క్రీడలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు క్రమశిక్షణను అలవర్చుతాయని ఆయన అన్నారు.

నాలుగో డివిజన్ కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి కూడా మిథున్ రాజ్‌ను అభినందించి, అంతర్జాతీయ స్థాయిలో పాల్వంచకు గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని పేర్కొన్నారు.

పాల్వంచ మేరీ తైక్వాండో అసోసియేషన్ కోచ్‌లు జె. మరియమ్మ, జె. రాములు ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఎం. మిథున్ రాజ్, బి. అక్షయ్, డి. రామ్‌వికాస్, డి. లక్ష్మి ప్రణతి, ఎ. ధనుష్ రెడ్డి ఈ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొని ప్రథమ స్థానాలు సాధించారు.

అంతర్జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ముఖ్య అతిథి నటుడు సుమన్ తాలర్, ముఖ్య నిర్వాహకుడు కన్నె గౌడ్ అందించిన ప్రోత్సాహం, మార్గదర్శనం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని నిర్వాహకులు తెలిపారు.

# ములుగు--పరకాల పర్యటనకు విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం



ఉమ్మడి వరంగల్ జిల్లా ములుగు, పరకాల నియోజకవర్గాల పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారిని హెలిప్యాడ్ వద్ద పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి గారితో మర్యాదపూర్వకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫర్టిలైజర్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**డోర్నకల్ /మరిపెడ మన ప్రజాశక్తి ఆగస్టు 16:-**

మరిపెడ మండల ఫెర్టిలైజర్ అండ్ పెట్ సైట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరిపెడ మండల అధ్యక్షుడు కాలం శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంలో వారి స్వగృహంకి అసోసియేషన్ అందరు కలిసి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా తెలిపారు. వారు మాట్లాడుతూ ఈరోజు నా వేడుకలు నిర్వహించిన అందరికీ కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ ప్రేమ అభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలని వారు తెలిపారు. ఈ వేడుకల్లో అత్యంత ఘనంగా నిర్వహించినందుకు ఆయన అభిమానులు సంఘం సభ్యులు మరియు మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా **ఎం. నర్సింహా** నియమితులైన సందర్భంగా కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘ నాయకులు మోటం చందు ముదిరాజ్, వడ్లకొండ వినయ్‌కుమార్ గౌడ్, పురుషోత్తం, విష్ణు గౌడ్, మహేందర్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సన్మానించారు.







ఎల్లుండి గ్రామ గ్రామాన బహుజన రాజ్య స్థాపికుడు సర్దార్ సర్వోయ్ పాపన్న గౌడ్ జయంతిని ఘనంగా నిర్వహించాలి, దళిత బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని మొట్టమొదటగా నిరూపించిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ -(మీసాల అరుణ్ కుమార్ - కో ఆర్డినేటర్, ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్)ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 279వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా మంచాల విజయ్ కుమార్ గారు (ప్రొప్రైటర్, విజయ్ ఆర్ట్స్, ఘట్‌కేసర్) విచ్చేసి అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గారు 350 సంవత్సరాలు ముందే బహుజన రాజ్యాధికారాన్ని నెలకొల్పటం జరిగింది, దాన్ని మనం అందరం కూడా ఆదర్శనంగా తీసుకొని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలని ఏకం చేసి మనం అందరం కూడా బహుజన రాజ్యాధికార దిశగా అడుగులు వేయాలని తెలియజేస్తున్నా. లాల్ నీల్ కలిసి రాజ్యాధికారం సాధించాల్సిన అవసరం ఉంది. అందరూ కూడా అంబెద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించాలి అని పిలుపునిచ్చారు. ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారుసర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ గారి 377వ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివ కృష్ణ గారు మాట్లాడుతూ ఆ బహుజన యోధుడి చరిత్ర తెలియజేయటం జరిగింది. పాపన్న 1650 ఆగస్ట్ 18న వరంగల్ జిల్లా ఖిలాషాపూర్ గ్రామంలో గౌడ కులంలో పుట్టారు. పాపన్న తండ్రి చిన్నతనంలోనే చనిపోతే తల్లి సర్వమ్మ అన్నీ తానై పెంచింది. పాపన్న కల్లు గీత వృత్తి కొనసాగిస్తూ యుక్త వయసులోనే భూస్వాములు, దేశముఖ్ ల దాష్టీకాలను సహించలేక, మూఢ సాంప్రదాయాలను ఎదిరించి పోరుబాట పట్టాడు. అగ్ర కులపెత్తనాన్ని అణచాలంటే ఒక్కరితో సాధ్యం కాదని గుర్తించి, మొత్తం బహుజన కులాలను ఏకం చేయాలనుకున్నాడు. తన స్నేహితులైన చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల పీరు, కొత్వాల్ మీర్ సాహెబ్ తో కలిసి చుట్టూ జరుగుతున్న విషయాల గురించి చర్చించేవాడు. వాళ్లకు తన మార్గం, భవిష్యత్తు కార్యాచరణను వివరించి గెరిల్లా సైన్యాన్ని తయారు చేసుకున్నాడు. ధనవంతులు, జమీందారులపై రహస్య దాడులు చేసి కొల్లగొట్టిన ధనంతో మెరుగైన ఆయుధాలను సమకూర్చుకున్నాడు. దొరలు, భూస్వాముల వల్ల బాధలు పడుతున్న వారికి విముక్తి కలిగించి వారితో తన సైన్యాన్ని విస్తరించుకున్నాడు. ఈ క్రమంలోనే ఉత్తర తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో అగ్రకుల భూస్వాములు, ధనవంతుల గడీలు, కోటలపై దాడులు ప్రారంభించాడు. ప్రజల శ్రమను దోపిడీ చేసి కోటల్లో దాచుకున్న ఆస్తులను కొల్లగొట్టి పేద ప్రజలకు పంచిపెట్టి బందీలుగా మగ్గుతున్న అణగారిన వర్గాలను విడిపించాడు. ఈ నేపథ్యంలో పాపన్న సైన్యం అతి తక్కువ సమయంలోనే 12 వేలకు చేరింది. సైనిక శిక్షణ, యుద్ధ విద్యలను నేర్చుకోవడానికి పాపన్న వ్యూహాత్మకంగా అడుగులు వేశాడు. శిక్షణ పొందిన సైన్యం ద్వారా చిన్న చిన్న సంస్థానాలు, గడీలపై మెరుపుదాడులు చేసి వాటిని ఆక్రమించుకుంటూ, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ను రాజధానిగా చేసుకుని, 1675లో సర్వాయిపేట కేంద్రంగా తన రాజ్యాన్ని స్థాపించి దుర్భేద్యమైన కోట నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండలను అధీనంలోకి తెచ్చుకుని విజయ దుర్గాలను నిర్మించాడు. 1708 వరకు మొఘల్ ఏలుబడిలో ఉన్న ఓరుగల్లు, భువనగిరి కోటలను చేజిక్కించుకుని, భువనగిరి, వరంగల్, కొలనుపాక, జఫర్ ఘడ్, చేర్యాల్, బైరానుపల్లి, నల్గొండ, కరీంనగర్, హుస్నాబాద్, హుజూరాబాద్ మొదలు మెదక్ జిల్లా పాపన్నపేట వరకు ఉన్న ప్రాంతాలను తన సామ్రాజ్యంగా చేసుకుని పాలించాడు. ఇలా సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి తన అధీనంలోకి వచ్చిన ప్రాంతాల్లో 20 కోటలను నిర్మించాడు. ఔరంగజేబు మరణానంతరం దక్షిణాదిన మొఘల్ పాలన మరింత పట్టు తప్పడంతో, పాపన్న గోల్కొండ కోటపై దాడికి పథకం వేస్తున్న తరుణంలో, మొఘల్ రాజు బహదూర్ షా పాపన్నను స్వయం పాలకునిగా సంధికి ఆహ్వానించాడు. సంధికి వచ్చిన పాపన్నను ఎర్ర తివాచీ పరచి గౌరవంగా ఆదరించారని ఆంగ్ల చరిత్రకారుడు టీడబ్ల్యూ హేగ్ తన రచనల్లో పేర్కొన్నారు. కొంత కప్పం చెల్లించి గోల్కొండ కోటకు రాజుగా కొనసాగవచ్చని బహదూర్ షా చేసిన ప్రతిపాదనకు అంగీకరించిన పాపన్న, మొఘల్ చక్రవర్తి కోరిన కప్పాన్ని చెల్లించి గోల్కొండ కోటపై బహుజనుల జెండాను ఎగురవేశాడు. అయితే బహుజనుడైన పాపన్నను గోల్కొండ కోటకు రాజుగా చేయడాన్ని జమీందార్లు, దేశముఖ్ లు, జాగీర్దార్లు జీర్ణించుకోలేకపోయారు. పాపన్నను ఎలాగైనా రాజ్యాధికారం నుంచి తప్పించాలని కుట్రలు పన్నారు. మొఘల్ చక్రవర్తుల రాజ్య విస్తరణను అడ్డుకుని 30 ఏండ్లు తెలంగాణ గడ్డని పాలించిన పాపన్న విజయాలకు బెదిరిపోయిన సుభేదార్లు, మొఘల్ తొత్తులైన భూస్వాములు కుట్ర పన్ని పాపన్న పరిపాలనలో తాము కొనసాగలేమని, ఆయనను పదవి నుంచి తప్పించాలని బహదూర్ షాను వేడుకోవడంతో, పాపన్నను బంధించి తేవాలని ఆయన సైన్యాన్ని ఆదేశించారు. దీంతో యూసఫ్ ఖాన్ రుజ్బహాని నాయకత్వంలో పెద్ద ఎత్తున మొఘల్ సైన్యం పాపన్నపై మూకుమ్మడిగా దాడికి దిగగా, ఇరు సైన్యాల మధ్య భీకర పోరులో పాపన్న తీవ్రంగా గాయపడి తప్పించుకున్నాడు. తనకు సురక్షిత ప్రాంతంగా భావించి హుస్నాబాద్ ప్రాంతానికి వచ్చి అక్కడ ఎల్లమ్మ గుడిని కట్టించి, రహస్యంగా కల్లు గీత కార్మికుడిగా జీవనం సాగించాడని చరిత్రకారులు చెపుతున్నారు. ఈ తరుణంలో ఒక ద్రోహి అందించిన సమాచారంతో మొఘల్ సైన్యం ఆయనను గుర్తించి బంధించడానికి ప్రయత్నించగా, శత్రువు చేతిలో మరణించడం ఇష్టం లేక పాపన్న ఆత్మహత్య చేసుకున్నాడని ప్రజల్లో ఒక కథనం ఉంది. మరో కథనం ప్రకారం 1709లో ఇరు సైన్యాల మధ్య జరిగిన పోరులో మొఘల్ సైన్యం ఆయనను బంధించి శిరచ్ఛేదనం చేసి తలను బహదూర్ షాకు కానుకగా ఢిల్లీకి పంపి, పాపన్న మొండాన్ని గోల్కొండ కోటకు వేలాడదీశారని మరో కథనం కూడా ప్రచారంలో ఉంది. జమీందార్లు, దొరల అరాచకత్వంపై తిరుగుబాటు చేసి పీడిత వర్గాల వీరత్వానికి ప్రతీకగా నిలిచిన సర్వాయి పాపన్న చరిత్రకు పట్టాభిషేకం జరగాలి. ఉద్దేశపూర్వకంగా విస్మరణకు గురైన ఆయన చరిత్రను ప్రభుత్వం వెలికి తీసి పాపన్న చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి భావితరాలకు అందించడమే కాకుండా, ప్రస్తుతం ప్రచారంలో ఉన్న వివిధ కథనాల నిగ్గు తేల్చాలి. పాపన్న కట్టిన కోటలు, బురుజులు, కట్టడాలను పరిరక్షించి, నాడు ఉపయోగించిన యుద్ధ సామగ్రి పరికరాల అవశేషాలను పురావస్తు శాఖ భద్రపరచాలి. పాపన్నకు గుర్తుగా ఆయన నిలువెత్తు విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై, పాపన్న పాలన సాగించిన ప్రాంతాల్లో ప్రతిష్ఠించాలి. ఖిలాషాపూర్, తాటికొండ, సర్వాయిపేట కోటలను రక్షిత కట్టడాలుగా గుర్తించి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తే.. రాబోయే తరాలకు పాపన్న ఘన చరిత్ర తెలియడమే కాకుండా, కళ్ల ముందే నాటి వైభవం కాలగర్భంలో కలిసిపోకుండా కాపాడిన వాళ్లమవుతాం అని తెలియజేసారు అరుణ్ కుమార్(ప్రబుద్ధ భరత్ ఇంటర్నేషనల్-సామాన్యకర్త). మేకల దాస్ వారు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్.

ఈ రోజు సూక్తి అబి సందేశ్ చేప్పారు : దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు, ప్రతి పౌరుని నైతికాభివృధి దేశాభివృద్ధి అని అంబేద్కర్ గారి మాటలు గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో మేకల దాస్ (అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం, ఘట్‌కేసర్), బండారి రాందాస్ (అధ్యక్షుడు, అంబే ద్కర్ యువజన సంఘం, ఇడబ్లూఎస్ కాలనీ), కడుపోల్ల బిక్షపతి(ఉపాధ్యక్షుడు అంబేద్కర్ యువజన సంఘం, ఘట్‌కేసర్), కె.సత్యం, కె నర్సింగ్ రావు, ఎరిటం శ్రీనివాస్ (ప్రధాన కార్యదర్శి, అంబేద్కర్ యువజన సంఘం, ఘట్‌కేసర్), ఇ విష్ణు, డి శివ కృష్ణ, ఇ అబి సందేశ్, జి లక్ష్మణ్, ఎం దేవాన్ష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నపురెడ్డిపల్లిలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు.. విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం?








## గుడి, బడి సమీపాల్లో మద్యం విక్రయాలపై స్థానికుల ఆందోళన -- అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు -- కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

**చాటింపు అన్నపురెడ్డిపల్లి :-**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో బెల్ట్ షాపుల పేరుతో అనధికారికంగా మద్యం విక్రయాలు సాగుతున్నాయన్న ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లో ఎక్కడపడితే అక్కడ మద్యం విక్రయాలు జరుగుతున్నాయంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా విద్యాసంస్థలు, ప్రార్థనా స్థలాలు, దేవాలయాల పరిసరాల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.

బడికి వెళ్లే దారిలోనే మద్యం విక్రయాలు?

విద్యార్థులు విద్యపై దృష్టి సారించాల్సిన వయసులో వారి ప్రయాణ మార్గాల్లోనే మద్యం విక్రయ కేంద్రాలు కనిపించడం పట్ల తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు మద్యం విక్రయ కేంద్రాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు చెబుతున్నారు.

"విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాల్సిన ప్రాంతాల్లో మద్యం విక్రయాలు ఎలా కొనసాగుతాయి?" అని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులపై మద్యం సంస్కృతి ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని, పాఠశాలల పరిసరాలను ప్రశాంతమైన విద్యా వాతావరణంగా ఉంచాల్సిన అవసరం ఉందని వారు పేర్కొంటున్నారు.

గుడి.. బడి సమీపంలోనూ విక్రయాలా?

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం విద్యాసంస్థలు, ఆలయాలు, ప్రార్థనా స్థలాలతో కూడిన ప్రాంతంగా ఉన్నప్పటికీ వాటి సమీపంలోనే మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు స్థానికుల్లో ఆగ్రహాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిసరాలు, ప్రధాన రహదారులు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో మద్యం విక్రయాలపై అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

మద్యం విక్రయాల కారణంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, సాధారణ ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడకూడదని స్థానికులు అంటున్నారు.

అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నాయన్న ఆరోపణలు వస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు ఏ స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారనే ప్రశ్నలు స్థానికుల్లో తలెత్తుతున్నాయి. మద్యం విక్రయాలకు అనుమతులు ఉన్నాయా? లేక అనధికారికంగా విక్రయాలు జరుగుతున్నాయా? అనే అంశంపై సమగ్ర విచారణ జరగాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగానే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అయితే అధికారులు ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు నిర్ధారణ కావాల్సి ఉంది. సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉందని స్థానికులు చెబుతున్నారు.

ప్రధాన రహదారులపై కూడా నిఘా అవసరం

మండల కేంద్రంలోని ప్రధాన రహదారులు, నివాస ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాల్లో అనధికారిక మద్యం విక్రయాలు జరుగుతున్నాయా అనే విషయంపై ప్రత్యేక నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. కేవలం ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా నిరంతరం తనిఖీలు నిర్వహిస్తే అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయవచ్చని వారు అభిప్రాయపడుతున్నారు.

కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలి

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో నెలకొన్న పరిస్థితిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎక్సైజ్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ముఖ్యంగా గుడి, బడి సమీపాల్లో మద్యం విక్రయ కేంద్రాలు లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులు, మహిళలు, సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మండల కేంద్రంలో కఠిన పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

చర్యలు ఎప్పుడూ?

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో బెల్ట్ షాపులపై వస్తున్న ఆరోపణలపై అధికారులు స్పందించి వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. విద్యార్థుల భవిష్యత్తు, మహిళల భద్రత, ప్రజల ప్రశాంత జీవనాన్ని దృష్టిలో ఉంచుకుని అనధికారిక మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి బెల్ట్ షాపులపై చర్యలు తీసుకుంటారా? లేక ఈ సమస్య ఇలాగే కొనసాగుతుందా? అనేది వేచి చూడాల్సిందే.


రేషన్ కార్డుల పంపిణీ
నిరంతరం సాగే ప్రక్రియ
అర్హులైన ప్రతి ఒక్కరికీ
కొత్త రేషన్ కార్డుల మంజూరు
కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పదహారు లక్షల కార్డుల పంపిణీ
రైతుల సన్నబియ్యానికి ఐదు వందల రూపాయల బోనస్ చెల్లింపు
ప్రతి ఒక్కరికీ ఆరు కిలోల సన్నబియ్యం ఉచితంగా పంపిణీ
దేశంలోనే ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనది
మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి


మందుల సూర్య కిరణ్ గారు
వైస్ చైర్మన్, టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్


శ్రీ మల్లికార్జున ఖర్గే గారికి
హైదరాబాద్‌లో జరిగిన
అవమానం సహించము..!
ఈ దారుణ అవమానాన్ని మేము
తీవ్రంగా ఖండిస్తున్నాం
స్థలం : డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర
తేది : 17-08-2026
ఉదయం 11 గంటలకి
ఈరపోగు రాజ్ కుమార్


నేడు దేవరకద్ర నియోజకవర్గం
చిన్న చింతకుంట మండలం
పలమర్రి గ్రామంలో ఎన్నగుట్ట దగ్గర
ATC కాలేజ్
భూమిపూజ కార్యమానికి
విచ్చేయుచున్న
మంత్రి
వివేక్ వెంకటస్వామి గారికి
స్వాగతం - సుస్వాగతం
ATC COLLEGE
జి.మధుసూధన్ రెడ్డి (GMR)
దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే


పేదలకు ఇందిరమ్మ ఇళ్ళు
ఇది కేవలం ఇల్లు కాదు
ఒక కుటుంబం - ఒక కళ - ఒక ఆశ్రయం
నేనావత్ బాలు నాయక్ శాసనసభ్యులు -దేవరకొండ
Team Devaran Naik //Social Media Peddishetti Mahendar // P.R.O


జై కాంగ్రెస్ !
జై జై కాంగ్రెస్ !!
ప్రజల కోసం...
అభివృద్ధి కోసం...
కాంగ్రెస్ తోనే
అభివృద్ధి సాధ్యం
ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వం లక్ష్యం...
అభివృద్ధి, సంక్షేమం రెండూ మా ధ్యేయం...
రేవంత్ రెడ్డి
తెలంగాణ ముఖ్యమంత్రి
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి పథకాలు
రైతు భరోసా
ఇందిరమ్మ ఇళ్లు
గృహజ్యోతి
మహాలక్ష్మి
₹500 గ్యాస్ సిలిండర్
ఆరోగ్యశ్రీ
సన్న బియ్యం పంపిణీ
రైతు రుణమాఫీ & ధాన్యానికి బోనస్
యువతకు
మహిళా సంఘాల బలోపేతం
మిషన్ భగీరథ
అభివృద్ధి పనులు
ప్రజల సంక్షేమం మా ప్రభుత్వం ధ్యేయం
కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం
చేతి గుర్తుకే మన ఓటు


జాతీయ బీసీ సంక్షేమ సంఘం
రాష్ట్ర అధికార ప్రతినిధిగా
ఎం. నర్సింహా
నియమితులైన సందర్భంగా
ధన్యవాదములు
గొర్ల ఐలేష్ యాదవ్
రాష్ట్ర అధ్యక్షులు
జాతీయ ప్రధాన కార్యదర్శి


కాంగ్రెస్ పార్టీ తెలంగాణ
షెడ్యూల్డ్ కాస్ట్ డిపార్ట్‌మెంట్
WE STAND WITH KHARGE JI, WE STAND FOR DALIT DIGNITY, WE STAND FOR THE CONSTITUTION
కుల వివక్షకు వ్యతిరేకంగా
మహా నిరసన
17/08/2026 (సోమవారం)
సాయంత్రం 5:00 గంటలకు
ప్రతి ఒక్కరూ తప్పక పాల్గొనాలి!
Naren Raja Anerali
CHAIRMAN BHAINDLA SRINIVAS
WE STAND FOR EQUALITY • WE STAND FOR CONSTITUTION


కాంగ్రెస్ పార్టీ
ప్రజల కోసం
ప్రగతి కోసం
సేవే మా లక్ష్యం.. అభివృద్ధియే మా ధ్యేయం..
మహిళా సాధికారత
విద్య అభివృద్ధి
ఆరోగ్య భద్రత
ఉద్యోగ అవకాశాలు
సమాన హక్కులు - సమాన అవకాశాలు
చింతల నిర్మల రెడ్డి MA B.Ed
టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మహిళా విభాగం
కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం | చేతి గుర్తుకే మన ఓటు






గౌరవ
ముఖ్యమంత్రి
శ్రీ రేవంత్ రెడ్డి గారు
గౌరవనీయ
పరకాల MLA రేవూరి ప్రకాష్ రెడ్డి
చిలువేరు శ్రీనివాస్
WARANGAL



# కల్తీకి చెక్.. తెలంగాణలో 'టీజీ సేఫ్' ఏర్పాటు

**ఆహార, ఔషధ నియంత్రణ శాఖలను విలీనం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం**
**'టీజీ సేఫ్' పేరిట కొత్త ఏకీకృత అథారిటీ ఏర్పాటు**
**నూతన కమిషనర్‌గా ఐపీఎస్ అధికారి అవినాశ్ మహంతి నియామకం**
**ఆహార, ఔషధాల కల్తీని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడటమే లక్ష్యం**
**నియంత్రణ వ్యవస్థల ఆధునికీకరణకు రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు**



**హైదరాబాద్,ఆగస్టు16**

తెలంగాణలో ఆహార, ఔషధాల నాణ్యతను పర్యవేక్షించేందుకు, కల్తీని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు వేర్వేరుగా పనిచేస్తున్న ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ), ఔషధ నియంత్రణ (డ్రగ్స్ కంట్రోల్) విభాగాలను విలీనం చేస్తూ ఏకీకృత పాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది. ఈ కొత్త సంస్థకు 'టీజీ సేఫ్' (తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్) అని నామకరణం చేసింది. ఈ మేరకు వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది.'టీజీ సేఫ్' నూతన కమిషనర్‌గా ఐపీఎస్ అధికారి అవినాశ్ మహంతిని నియమిస్తూ సాధారణ పరిపాలన శాఖ మరో జీవోను విడుదల చేసింది. ఆయన గతంలో డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.రాష్ట్రంలో ఆహార వ్యాపార కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో, నాణ్యత లేని, నకిలీ ఆహార పదార్థాలు, ఔషధాలను నిరోధించి ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం తన జీవోలో పేర్కొంది. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం-2006, డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం-1940 కింద నిబంధనల అమలు, పర్యవేక్షణను బలోపేతం చేయడమే ఈ విలీనం ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేసింది. ఈ రెండు విభాగాల లక్ష్యాలు ప్రజారోగ్యం, వినియోగదారుల భద్రత, నాణ్యతా ప్రమాణాల హామీ వంటి ఉమ్మడి అంశాలతో ముడిపడి ఉన్నాయని ప్రభుత్వం వివరించింది.ఈ కొత్త ఏకీకృత వ్యవస్థ కింద డ్రగ్ అడ్మినిస్ట్రేషన్, ఫుడ్ సేఫ్టీ, ఎన్‌ఫోర్స్‌మెంట్, లీగల్ అండ్ ప్రాసిక్యూషన్, లేబొరేటరీ, అడ్మినిస్ట్రేటివ్ విభాగాలు పనిచేస్తాయి. అయితే, ఆహార భద్రత, ఔషధ నియంత్రణ చట్టాల ప్రకారం సంబంధిత అధికారుల చట్టబద్ధమైన అధికారాలు యథాతథంగా కొనసాగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశంలోని పలు రాష్ట్రాల్లో ఈ తరహా ఏకీకృత విధానం ఇప్పటికే విజయవంతంగా అమలవుతున్నట్లు తెలిపింది.మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నియంత్రణ వ్యవస్థలను ఆధునికీకరించేందుకు, ప్రస్తుతం ఉన్న యంత్రాంగాలను సమీక్షించేందుకు ఒక రాష్ట్రస్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. వ్యవస్థాగత ఆధునికీకరణ, సర్వీస్ రూల్స్ సమన్వయం, క్షేత్రస్థాయి యూనిట్లు, ప్రయోగశాలల మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలపై ఈ కమిటీ సమగ్ర అధ్యయనం చేసి, జాతీయ, అంతర్జాతీయ ఉత్తమ పద్ధతులకు అనుగుణంగా ఒక పటిష్ఠమైన నియంత్రణ వ్యవస్థను రూపొందించేందుకు సూచనలు చేస్తుంది.

# కుల గణనలో బీసీల వివరాలు చేర్చాలి..
# కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మంత్రి పొన్నం




**హైదరాబాద్,ఆగస్టు16**

దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణనలో బీసీల కుల గణనను సమగ్రంగా చేపట్టాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే, ఏప్రిల్ 1, 2025న ప్రకటించిన విధంగా కుల గణనలో బీసీల వివరాలను తప్పనిసరిగా చేర్చాలని కోరారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. బీసీ అని చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత 12 సంవత్సరాల్లో దేశంలోని బీసీల సంక్షేమం కోసం చేసిన ఒక్క కార్యక్రమం ఏమిటో సూటిగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బలహీన వర్గాల కోసం కేంద్ర ప్రభుత్వం చేసిన ఒక ముఖ్యమైన కార్యక్రమాన్ని అయినా వెల్లడించాలని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జనగణన ప్రశ్నావళిలో బీసీలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా సేకరించే అంశం లేకపోవడం తీవ్రంగా ఆక్షేపణీయమన్నారు. మొదట 32 ప్రశ్నలతో ఇళ్ల సర్వే నిర్వహించిన సమయంలో 13వ ప్రశ్నలో ఎస్సీ, ఎస్టీ వివరాలు సేకరించినప్పటికీ బీసీలకు సంబంధించిన ప్రశ్న లేకపోయిందని తెలిపారు. రెండో దశలో కేటగిరీల వారీగా వివరాలు సేకరిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి జనగణన దరఖాస్తు నమూనాను ప్రధానమంత్రికి వివరించి, బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని స్వయంగా వివరించినట్లు మంత్రి తెలిపారు. అప్పుడు రెండో దశలో పూర్తి స్థాయిలో సమాచారాన్ని సేకరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, తాజాగా విడుదల చేసిన 40 ప్రశ్నల్లో కూడా ఓబీసీ అనే పదాన్ని స్పష్టంగా పేర్కొనకపోవడం దురదృష్టకరమన్నారు."40 ప్రశ్నల్లో ఓబీసీ అనే పదం లేకపోవడం తీవ్ర అభ్యంతరకరం" అని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇప్పటికైనా జనగణన ప్రశ్నావళిని సవరించి బీసీలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించాలని డిమాండ్ చేశారు. బీసీల సంఖ్య తెలిస్తేనే సామాజిక న్యాయం దేశంలో బీసీలు ఎంతమంది ఉన్నారు, వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితి ఏమిటి అనే ప్రామాణిక సమాచారం ఉంటేనే వారి అభివృద్ధికి అవసరమైన విధానాలు, సంక్షేమ కార్యక్రమాలు రూపొందించగలమని మంత్రి అన్నారు.రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించాలంటే సుప్రీంకోర్టు ముందు ప్రామాణికమైన గణాంకాలను ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల జనాభా ఎంత ఉందో తెలియకుండా, వారి సామాజిక-ఆర్థిక పరిస్థితులపై శాస్త్రీయమైన గణాంకాలు లేకుండా రిజర్వేషన్లకు సంబంధించిన న్యాయపరమైన అడ్డంకులను అధిగమించడం సాధ్యం కాదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా శాస్త్రీయ పద్ధతిలో బీసీ కుల గణన నిర్వహించి, దాని ఆధారంగా ప్రామాణిక సమాచారాన్ని న్యాయస్థానం ముందు ఉంచిందని మంత్రి తెలిపారు. తెలంగాణలో చేపట్టిన కుల గణన తరహాలో దేశవ్యాప్తంగా కూడా సమగ్ర కుల గణన నిర్వహించాలని డిమాండ్ చేశారు.బీజేపీ తెలంగాణ నేతలు సమాధానం చెప్పాలి బీసీల రిజర్వేషన్ల విషయంలో తెలంగాణ బీజేపీ నాయకత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు బీసీల కుల గణనపై స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరారు. "బీసీల ఓట్లు కావాలా? బీసీలకు సామాజిక న్యాయం కావాలా?" అని బీజేపీ నాయకులను మంత్రి ప్రశ్నించారు. తెలంగాణలో నిర్వహించిన సర్వే ఆధారంగా దేశవ్యాప్తంగా కుల గణన చేపడతామని బీజేపీ నాయకులు గతంలో చెప్పారని గుర్తుచేస్తూ.. ఇప్పుడు కేంద్రం విడుదల చేసిన 40 ప్రశ్నల్లో బీసీల వివరాలకు స్పష్టమైన ప్రాధాన్యత ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎవరికి ఉన్న హక్కులను తాము గుంజుకునే ప్రయత్నం చేయడం లేదని, దేశంలో ఏ వర్గం ఎంతమంది ఉన్నారో తెలుసుకోవడమే తమ డిమాండ్ అని మంత్రి స్పష్టం చేశారు. "జిత్నీ ఆబాదీ, ఉత్నీ హిస్సేదారీ" కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపాదించిన "జిత్నీ ఆబాదీ, ఉత్నీ హిస్సేదారీ" నినాదం మేరకు జనాభా ప్రాతిపదికన సామాజిక న్యాయం అందించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ఎవరు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారో కచ్చితమైన లెక్కలు తెలిస్తేనే వారి అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికలు రూపొందించగలమన్నారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రిజర్వేషన్లపై ఉన్న పరిమితులను తొలగించి, జనాభా ప్రాతిపదికన సామాజిక న్యాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్రానికి లేఖ బీసీల కుల గణన అంశంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తాను లేఖ రాస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 2025 ఏప్రిల్ 1న కేంద్రం ప్రకటించిన విధంగా దేశవ్యాప్తంగా నిర్వహించే కుల గణనలో బీసీల జనాభా వివరాలను తప్పనిసరిగా చేర్చాలని లేఖ ద్వారా డిమాండ్ చేయనున్నట్లు వెల్లడించారు. "బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వానికి నిజమైన చిత్తశుద్ధి ఉంటే.. ఇప్పటికైనా ప్రామాణికమైన లెక్కలు సేకరించాలి. గత 12 సంవత్సరాల్లో బీసీలకు చేయలేకపోయిన న్యాయాన్ని ఇప్పుడు అయినా చేయాలి" అని మంత్రి అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా సామాజిక న్యాయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, మహాత్మా జ్యోతిబా ఫూలే చూపిన సామాజిక న్యాయ మార్గంలో బలహీన వర్గాలకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని మంత్రి అన్నారు. దేశం స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్న సమయంలో కూడా కుల, సామాజిక వివక్షకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువలను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించి బీసీలతో పాటు అన్ని సామాజిక వర్గాల ప్రామాణిక జనాభా వివరాలను సేకరించాలని, 40 ప్రశ్నల్లో బలహీన వర్గాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని చేర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి డిమాండ్ చేశారు. "ఎవరెంత ఉన్నారో తెలిస్తేనే వారికి తగిన వాటా, తగిన న్యాయం అందుతుంది. బీసీల కుల గణనపై కేంద్రం ఇక మొసలి కన్నీరు కార్చకుండా, ఆచరణలో సామాజిక న్యాయం చూపించాలి" అని మంత్రి స్పష్టం చేశారు.




# ప్రజాసేవలో అంకితభావానికి ప్రశంస..



**నందికొట్కూరు కానిస్టేబుల్ సుబ్బరాయుడుకు ఉత్తమ పురస్కారం.**

**నందికొట్కూరు**

పోలీస్ శాఖలో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు విశేషంగా కృషి చేస్తున్న నందికొట్కూరు అర్బన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సుబ్బరాయుడుకు ఉత్తమ కానిస్టేబుల్ పురస్కారం లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి చేతుల మీదుగా సుబ్బరాయుడు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణతో పాటు ప్రజల భద్రత కోసం చూపిన అంకితభావాన్ని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేశారు.పగిద్యాల మండలం పాలమర్రి గ్రామానికి చెందిన సుబ్బరాయుడు ప్రస్తుతం నందికొట్కూరు అర్బన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసే సిబ్బంది పోలీస్ శాఖకు గర్వకారణమని మంత్రి ఫరూక్ అభినందించారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని సుబ్బరాయుడు తెలిపారు.ఈ సందర్భంగా ఆత్మకూర్ డీఎస్పీ రామాంజి నాయక్, సీఐ అశోక్ కుమార్, ఎస్సై చంద్రశేఖర్ సహా పోలీస్ సిబ్బంది సుబ్బరాయుడును అభినందించారు.

# వరి బోనస్ చెల్లింపులు ఇక వీరికే - కీలక మార్పులు..!!



**హైదరాబాద్,ఆగస్టు16**

రైతులకు ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది. ఇప్పటి వరకు అమలు చేస్తున్న సన్న వడ్ల బోనస్ పథకంలో కీలక మార్పులు చేసింది. ప్రభుత్వం ఎంపిక చేసిన సన్న బియ్యం రకాలను సాగు చేసినవారికి మద్దతు ధరలతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ చెల్లించాలని నిర్ణయించింది. ప్రస్తుతం రైతులు పండించిన సన్న రకం వడ్లకు మార్కెట్ ధరతో పాటు అదనంగా క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ అందిస్తున్నారు. డబ్బును నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేస్తున్నారు. అయితే, ఇక నుంచి తాజా మార్పుల మేరకు కొత్త మార్గదర్శకాలను అమలు చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది.తెలంగాణ వ్యవసాయ శాఖ రైతులకు కీలక సమాచారం అందించింది. ప్రభుత్వం రైతులు విక్రయించిన సన్న వడ్లకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ జమ చేస్తోంది. వీటిని నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం వేస్తోంది. అయితే ఈ బోనస్ అందించేందుకు పలు విధివిధానాలు మార్చింది. ఇక నుంచి ప్రభుత్వం ప్రకటించిన 7 రకాల సన్న రకం విత్తనాలు వేసి పండించిన రైతులకు మాత్రం బోనస్ అందుతుంది. ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన 7 ప్రత్యేక రకాల సన్న వరి విత్తనాలను వేసి పండించిన రైతులకు మాత్రమే క్వింటాకు రూ.500 బోనస్ సొమ్ము అందుతుంది. ఈ పథకానికి అర్హత సాధించాలంటే రైతులు కొనుగోలు చేసే విత్తనాల రికార్డులు ఆన్‌లైన్‌లో కచ్చితంగా నమోదు చేయటం కోసం ప్రత్యేక ఆన్‌లైన్ ప్రక్రియను అందుబాటులోకి తెచ్చినట్లు అధికారులు వెల్లడించారు.ఇక ఈ రకాలకే బోనస్ చెల్లింపు ఇప్పటి వరకు ప్రభుత్వం రైతులకు ఈ పథకం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తోంది. కాగా, ఇక నుంచి ప్రభుత్వ అనుమతి పొందిన విత్తన డీలర్లు తాము రైతులకు విక్రయించే ప్రతి సన్న వరి విత్తన రకం వివరాలను వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేసారు. సన్న వరి రకం విక్రయాల ఆప్షన్‌ను ఎంచుకుని విత్తనాలు కొనుగోలు చేసిన రైతు పేరు, తండ్రి పేరు, విత్తన రకం, కంపెనీ పేరు, లాట్ నంబర్, సీడ్ ప్యాకెట్ సైజ్, కొనుగోలు చేసిన తేదీ లాంటి వివరాలు నమోదు చేయాలని స్పష్టం చేసారు. వానాకాలం సీజన్‌లో విక్రయించే విత్తనాలకు మాత్రమే ఈ డిజిటల్ విధానం అమల్లో ఉంటుంది. ర్ఎన్ఆర్-15048, బీపీటీ-5204, కేఎన్ఎం-1638, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, డబ్ల్యుజీఎల్-44, కేఎన్ఎం-7715 రకాలు పండించిన రైతులకు మాత్రమే బోనస్ అందిస్తారు. దీని వల్ల సన్న బియ్యం సాగు మరింత పెరుగుతుందని భావిస్తున్నారు.

